ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

09.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయసభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి.
2. 2024 వక్ఫ్ సవరణ బిల్లు అధ్యయనానికి 21 మంది సభ్యులతో కూడిన సంయుక్త పార్లమెంటరీ సంఘాన్ని నియమిస్తూ లోక్ సభ ఈరోజు తీర్మానం ఆమోదించింది.
3. ఆగస్టు 11న జరిగే 2024 నీట్ పీజీ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది.
4. పారిస్ ఒలింపిక్స్ లో 57 కేజీల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ విభాగంలో జరిగే కాంస్య పతక పోటీలో భారత కుస్తీ యోధుడు అమన్ షెరావత్..... ప్యోర్టో రికోకు చెందిన డేరియన్ క్రూజ్ తో తలపడనున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 9 గంటల 45 నిమిషాలకు మొదలు కానుంది.

-------

**PARLIAMENT**

పార్లమెంట్ ఉభయసభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి. గత నెల 22న ప్రారంభమైన సమావేశాలు సోమవారం వరకు కొనసాగాల్సి వుండగా ఈరోజే నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 15 సమావేశాలు, 115 గంటలపాటు జరిగాయని స్పీకర్ ఓంబిర్లా తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న బడ్జెట్ ప్రవేశపెట్టారు. 27 గంటల 19 నిమిషాల పాటు బడ్జెట్ పై చర్చ జరిగింది. ఈ సమావేశంలో 12 ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టగా, 4 బిల్లులు లోక్ సభ ఆమోదం పొందాయని

స్పీకర్ తెలిపారు. ఆర్థిక బిల్లు, ద్రవ్య వినిమయ బిల్లు, జమ్ముకాశ్మీర్ ద్రవ్య వినిమయ బిల్లు, భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లు లోక్ సభ ఆమోదం పొందాయి. రాజ్యసభలో కేంద్ర బడ్జెట్ పై 22 గంటల పాటు చర్చలు జరిగినట్లు ఛైర్మన్ జగదీప్ ధన్కర్ తెలిపారు.

**NSD**

**WAQF LS**

2024 వక్ఫ్ సవరణ బిల్లును అధ్యయనానికి 21 మంది సభ్యులతో కూడిన సంయుక్త పార్లమెంటరీ సంఘాన్ని నియమిస్తూ లోక్ సభ ఈరోజు తీర్మానం ఆమోదించింది. జగదాంబికా పాల్, నిశికాంత్ దూబే, తేజస్వీ సూర్య, దిలీప్ సైకియా, గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మహమ్మద్ జావేద్, కల్యాణ్ బెనర్జీ, అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, రాజ్యసభ నుండి 10 మంది ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ కమిటీ తమ నివేదికను లోక్ సభ తదుపరి సమావేశాల మొదటి వారాంతంలో సమర్పిస్తుందని అన్నారు. రాజ్యసభ కూడా ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ బ్రిజ్ లాల్, సంజయ్ సింగ్ , రాధామోహన్ దాస్ అగర్వాల్, విజయసాయిరెడ్డిలను సంయుక్త పార్లమెంటరీ సంఘంలో రాజ్యసభ నుంచి సభ్యులుగా నియమించింది.

**NSD**

**EVE RS OPPOSITION**

రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌పై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ సభ్యురాలు జయా బచ్చన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులు ఈరోజు నిరసన తెలుపుతూ ఆమెపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. ఎగువ సభలో జయా బచ్చన్ ప్రవర్తనపై కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా  సభలో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాగా సభలో ఏర్పడిన గందరగోళం మధ్య విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. తదనంతరం ప్రతిపక్షాలను పలువురు సభ్యులు, కేంద్ర మంత్రులు విమర్శించారు.   ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ

మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ప్రతిపక్షాల ప్రవర్తన ఆమోదయోగ్యం కాదని, వారు సభాధ్యక్షుడికి  క్షమాపణలు చెప్పాలన్నారు. మాజీ ప్రధాని, జెడి(ఎస్) నాయకుడు హెచ్‌డి దేవెగౌడ మాట్లాడుతూ, సభలో సభ్యులుగా, అధిష్ఠానానికి గౌరవం ఇవ్వడం తప్పనిసరి అని విజ్ఞప్తి చేశారు.

**NSD**

**VAYUYAAN VIDHEYAK**

భారత వాయుయాన్ విధేయక్ 2024 బిల్లును లోక్ సభ  ఈ రోజు ఆమోదించింది. ఏదైనా విమానం, విమాన తరగతి రూపకల్పన, తయారీ, వినియోగం, నిర్వహణ, అమ్మకం, ఎగుమతులు దిగుమతుల విషయంలో భద్రతా నిబంధనలు రూపొందించే అధికారం కేంద్రానికి ఈబిల్లు కల్పిస్తుంది. ఏదైనా విమాన ప్రమాదం జరిగితే ఆ సంఘటనపై దర్యాప్తు చేయడానికి నిబంధనలు రూపొందించే అధికారం ప్రభుత్వానికి కల్పించడమే ఈ బిల్లు లక్ష్యం.  ఈ బిల్లుపై జరిగిన చర్చలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో పౌర విమానయానం ఊహకందని వృద్ధిని సాధించిందన్నారు. దేశంలో 2014లో విమానాశ్రయాల సంఖ్య 74 గా ఉంటే  ప్రస్తుతం  అది 157కి పెరిగిందని, ఇది రెట్టింపు కంటే ఎక్కువని తెలిపారు. దేశంలో అత్యధిక ప్రయాణీకుల వృద్ధి నమోదైందని, ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద విమానయాన ఆర్థిక వ్యవస్థగా ఉందని ఆయన అన్నారు.

**NSD**

PM-BJP SC ST

ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభకు చెందిన బీజేపీ ఎంపీలు ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఎస్టీ, ఎస్సీల క్రీమీలేయర్‌పై సుప్రీంకోర్టు అభిప్రాయానికి సంబంధించి ఎంపీలు సంయుక్తంగా మెమోరాండం సమర్పించారు. సమావేశం అనంతరం బీజేపీ ఎంపీ భోలాసింగ్ మీడియాతో మాట్లాడుతూ, ఈ నిర్ణయాన్ని అమలు చేయరాదని డిమాండ్ చేశారు. ఇది కేవలం సర్వోన్నత న్యాయస్థానం పరి అభిప్రాయం మాత్రమేనని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని భోలాసింగ్ అన్నారు.

## LS BULLET PROOF JACKET

తేలికైన ఫ్రంట్ హార్డ్ ఆర్మర్ ప్యానెల్‌తో కూడిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ - DRDO అభివృద్ధి చేసింది. లోక్‌సభలో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ఇచ్చిన ఒక వ్రాతపూర్వక సమాధానంలో, ఇది మధ్యస్థ సైజులో సుమారు 10 కిలోగ్రాముల బరువుతో ఉంటుందని, లెవల్ 6 తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ అని తెలిపారు. ఇది సైనిక చర్య సమయంలో ధరించే సామర్థ్యాన్ని, సౌలభ్యాన్ని కలిగి ఉందన్నారు.

- ఎన్ ఎస్ డి

## REV: LAW JUSTICE-HRC

నేపాల్‌లో, పరివర్తన న్యాయ సవరణ బిల్లుపై నివేదికను ప్రతినిధుల సభకు చెందిన చట్టం, న్యాయం , మానవ హక్కుల కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లు మానవ హక్కుల ఉల్లంఘనలను అంటే బలవంతం, లైంగిక హింస, ఉద్దేశపూర్వక హత్యలు, అపహరణ, చిత్రహింసలతో సహా సాయుధ పోరాటంలో నష్టపోయినవారికి పరిహారం చెల్లించడం, నేరస్థులకు శిక్షను తగ్గించడం వంటి నిబంధనలను అమలు చేయడానికి ఉద్దేశించింది. ఈ కమిటీ నిన్న సింఘా దర్బార్‌లో సమావేశమై నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఎన్ ఎస్ డి

## SC-NEET

ఆగస్టు 11న జరిగే 2024 నీట్ పీజీ  పరీక్షా కేంద్రాలకు కొందరు అభ్యర్థులు చేరుకోవడంలో ఇబ్బందులున్నాయని, కాబట్టి పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ముగ్గురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. పరీక్షా కేంద్రాల విషయంలో కొందరికి అసౌకర్యం కలిగినంత మాత్రాన 2 లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ఇబ్బందుల్లో పడేయలేమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కాగా పరీక్ష

నిర్వహించాల్సిన నగరాలను జులై 31నే కేటాయించినప్పటికీ ఈ పరీక్షా కేంద్రాలను మాత్రం ఆగస్టు 8న ప్రకటించారు.

- ఎన్ ఎస్ డి

## ISREAL-WEST ASIA

ఇరాన్, హిజ్బుల్లాల నుండి దాడులు జరిగే ముప్పు ఉండడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్న దరిమిలా ఇజ్రాయెల్ అత్యంత అప్రమత్తంగా ఉంది. పొంచి ఉన్న ముప్పుల దృష్ట్యా దేశ ప్రజలు సురక్షిత గదులలో ఆహారం, నీటిని నిల్వ చేసుకోవలసిందిగా ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రజలకు సలహా ఇచ్చింది. దేశం "రక్షణకు, అలాగే దాడికి సిద్ధంగా ఉంది" అని ఇజ్రాయెల్ సైన్యానికి ఇచ్చిన ఒక సందేశంలో ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు హామీ ఇచ్చారు.  ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ చర్చలకు తిరిగి రావాలని అమెరికాతో సహా అంతర్జాతీయ మధ్యవర్తులు కోరారు.

- ఎన్ ఎస్ డి

**PARIS OLYMPICS**

పారిస్ ఒలింపిక్స్ లో 57 కేజీల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ విభాగంలో జరిగే కాంస్య పతక పోటీలో భారత కుస్తీ యోధుడు అమన్ షెరావత్..... ప్యోర్టో రికోకు  చెందిన డేరియన్ క్రూజ్ తో తలపడనున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 9 గంటల 45 నిమిషాలకు మొదలు కానుంది. గోల్ఫ్ లో భారత క్రీడాకారిణులు అదితి అశోక్, దీక్షా దాగర్ టీ-14 స్థానంలో నిలిచి రెండో రౌండ్ నుంచి మూడో రౌండ్ కు చేరుకున్నప్పటికీ పతక సాధనలో వెనకబడి ఉన్నారు. 400 మీటర్ల రిలే బృంద విభాగంలో మనదేశ పురుష, మహిళల జట్లు తుది పోరుకు అర్హత సాధించలేకపోయాయి.

**DW BUSINESSWORLD**

భారతదేశం ప్రపంచ మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రంగా ముందుకెళుతోంది. లాజార్డ్ నివేదిక పేర్కొంది

భారతదేశం అతి వేగమైన ఆర్థిక వృద్ధిని కొనసాగిస్తూ ప్రపంచ మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రంగా అవతరించేందుకు చురుగ్గా ముందుకెళుతోంది అని లాజార్డ్ పేర్కొంది. అవుట్ లుక్ ఆన్ ఎమర్జింగ్ మార్కెట్స్ అనే ఇతివృత్తంతో గల తమ తాజా నివేదికలో భారతదేశపు బలమైన జనాభా లాభాన్ని గుర్తించింది. 2060 వరకు వృద్ధ చెందేందుకు దేశ యువ జనాభా లాభదాయకంగా ఉంటుందని ఆ సంస్థ తెలియచేసింది. తమ జనాభాలో సుమారు 80 శాతం యువత, పెరుగుతున్న కార్మికశక్తి 50 సంవత్సరాల వయస్సు దిగువన ఉందని, మధ్య తరగతి వాస్తవ వేతన వృద్ధితో పెరుగుతోందని ఆ సంస్థ పేర్కొంది.

## REV. SISODIA BAIL - REAX

ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదల పట్ల పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త ఢిల్లీలో పార్టీ నాయకుడు సంజ్యా సింగ్ మీడియాతో మాట్లాడుతూ - ఈ తీర్పు దేశంలో న్యాయ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి లభించిన విజయమని అన్నారు.

ఎస్ ఎస్ డి

**LS-VAYUYAN VIDHEYAK**

The Lok Sabha today passed the Bharatiya Vayuyan Vidheyak 2024. The Bill empowers the Central Government to make rules regulating the design, manufacture, maintenance, possession, use, operation, sale, export, or import of any aircraft or class of aircraft and for securing the safety of aircraft operations. The Bill is aimed at empowering the government to make rules for the investigation of any air accident or incident. Replying to a debate on the Bill, Union Civil Aviation Minister Kinjarapu Rammohan Naidu said that civil aviation has witnessed unimaginable growth in the last ten years under the Narendra Modi government. He informed the House that the number of airports in the country has increased from 74 in 2014 to 157 at present, which is more than double. He added that an all-time high passenger growth has been

registered in the country and that India is currently the third-largest aviation economy in the world.

**REV. LS WAQF JOINT COMMITTEE**

The Lok Sabha today adopted a motion naming 21 of its members to be part of a Joint Committee of Houses to examine the Waqf (Amendment) Bill, 2024. The members include Jagdambika Pal, Nishikant Dubey, Tejasvi Surya, Dilip Saikia, Gourav Gogoi, Imran Masood, Mohammed Jawed, Kalyan Banerjee, and Asaduddin Owaisi, among others. The Committee will also include ten members from the Rajya Sabha. Moving the motion in the Lower House, Parliamentary Affairs and Minority Affairs Minister Kiren Rijiju said the Committee will submit its report to the Lok Sabha by the last day of the first week of the next session.

**The Rajya Sabha also adopted the motion regarding the inclusion of 10 members from the Upper House. The prominent members include Brijlal, Sanjay Singh, Radha Mohan Das Agarwal, and V. Vijay Sai Reddy in the JPC.**

**ISREAL-WEST ASIA**

Israel is on high alert as tensions in the West Asia reach a critical point, with the country bracing for potential attacks from Iran and Hezbollah. The Israeli government has taken the extraordinary step of advising its citizens to stock up on food and water in fortified safe rooms, signaling growing concerns about imminent threats. In a statement to Israeli army, Prime Minister Benjamin Netanyahu assured that the country is "prepared for defence, as well as offense," underscoring the nation's readiness for potential conflict. This comes as international mediators, including the United States, have issued urgent calls for Israel and Hamas to return to ceasefire talks, stressing that there is "no further time to waste, nor excuses."

**V/C-VINOD KUMAR**

***Adding to the volatile situation, Hezbollah leader Hassan Nasrallah declared***

***that the group will attack Israel but is deliberately keeping the country waiting as "part of the punishment." Intelligence reports suggest that Hezbollah may be planning to strike Israel independently of Iran in the coming days. The current crisis follows recent assassinations of key figures in the conflict. Israel claimed responsibility for killing Fuad Shukr, a top Hezbollah military commander, in retaliation for a rocket attack from Lebanon that resulted in the deaths of 12 children. The assassination of Ismail Haniyeh, Hamas's political leader in Tehran , has further heightened tensions. VINOD KUMAR, AKASHVANI NEWS, DUBAI.***

**REV. SISODIA BAIL - REAX**

Aam Aadmi Party has welcomed the bail granted to its leader Manish Sisodia by the Supreme Court. Talking to media in New Delhi, party leader Sanjya Singh said the judgment is a victory for the legal system and democracy in the country. He alleged that for the last several months the ED and the CBI worked to ensure that Mr. Sisodia remains in jail. CPI General Secretary D Raja, DMK MP Kanimozhi and some leaders of other opposition parties also welcomed the bail granted to the AAP leader.

Meanwhile, BJP has said that Mr. Sisodia is still an accused and his answer ability is in the court of law for allegedly betraying the people of Delhi. Party MP Bansuri Swaraj told media that he was in jail for 17 to 18 months and the AAP leader has been granted bail on the basis of delay in trial.

**PM-BJP SC ST**

BJP MPs from Lok Sabha and Rajya Sabha belonging to ST and SC communities met with Prime Minister Narendra Modi at Parliament House today. The MPs jointly submitted a memorandum regarding the Supreme Court's observation on the creamy layer for ST and SC. Talking to media following the meeting, BJP MP Bhola Singh said they demanded that this decision should not be implemented. He said the Prime Minister assured them that this is just an observation of the apex court.

**PARLIAMENT SINE DIE**

Both the Houses of Parliament were adjourned sine die today. The Budget Session of Parliament began on 22nd of the last month and it was due to conclude on Monday. Speaker Om Birla today said, 15 meetings were held in this session which lasted for 115 hours. He said, Finance Minister Nirmala Sitharaman presented the Union Budget 2024-25 on 23rd July, which was discussed by the House for 27 hours and 19 minutes. He said, 12 government bills were introduced during the session of which four were passed by the Lok Sabha. The Speaker said, Lok Sabha witnessed 136 percent productivity during the session. The Finance Bill, the Appropriation Bill, the Jammu and Kashmir Appropriation Bill, and the Bhartiya Vayuyan Vidheyak were passed in the Lower House.

**(S/B- Om Birla)**

Rajya Sabha Chairman Jagdeep Dhankhar said, around 22 hours discussions were held on Union Budget in the Upper House. He said, the House sat for 90 hours during the session. He said, he is looking forward with hope, expectation and confidence that the next session would be rewarding for every member of the House and for the benefit of the entire nation.

**REV: LAW JUSTICE-HRC**

In Nepal, the Law, Justice and Human Rights Committee of the House of Representatives has unanimously approved the report on the Transitional Justice Amendment Bill. The bill addresses human rights violations (include coercion, sexual violence, deliberate killings, disappearances and torture), compensation for those affected by the armed conflict and provisions for reduced punishment for offenders. The committee met at Singha Durbar yesterday and concluded with the unanimous approval of the report, which will be presented at the next session of the House of Representatives.

**LS BULLET PROOF JACKET**

DRDO has developed the Bullet Proof Jacket consisting of the lightest Front Hard

Armour Panel. In a written reply in Lok Sabha Minister of state for defense Sanjay Seth said, it is the lightest bullet proof jacket of level 6 with approximate weight over 10 kilogram for medium size, which enhances the wearability and comfort during the operation. He added, this Jacket has a unique feature of Quick Release Mechanism along with other associated features. <><>

**EVE PARIS OLYMPICS SCHEDULE**

At the Paris Olympics 2024, Indian grappler Aman Sehrawat will be eyeing an Olympic podium finish when he takes to the mat in the men's 57kg freestyle wrestling event at the Champ-de-Mars Arena today. Aman will be looking for India's first Paris 2024 Olympics medal in wrestling when he takes on Darian Cruz of Puerto Rico in the bronze medal match. The match will start at 9:45 PM IST. Indian golfers Aditi Ashok and Diksha Dagar continue their T14 position from round 2 into round 3, but are still far behind the medal contention. In athletics, the men's and women's 4x400m relay teams finished 5th in the heats with a time of 3:00.58. They missed out on a spot in the final by a mere 0.5 seconds.

**EVE RS OPPOSITION**

In the Rajya Sabha today, the treasury bench brought a motion of censure against opposition Samajwadi Party member Jaya Bachchan over her alleged unparliamentary remark about the Chairman of the Upper House, Jagdeep Dhankhar. Leader of the House and Union Health Minister JP Nadda moved the motion of censure against the conduct of the opposition member in the Upper House. He said that the comments from the opposition were unparliamentary and highly objectionable. The Chairman took strong exception to the remarks made by the SP member and stated that no one would be allowed to undermine the reputation of the Chair. The Chair's objection was specifically to the comments made by the SP member regarding the tone, language, and temperament of the Chairman.

Members from the treasury bench also objected to Jaya Bachchan's comments. Amid the ruckus, opposition members walked out of the House. Subsequently, several

members and union ministers criticized the opposition, alleging that they were trying to undermine the decorum of the House and the Chair. The Question Hour was not held today, and the House was adjourned three times over the issue. Senior member and Agriculture Minister Shivraj Singh Chouhan said the conduct of the opposition was unacceptable and that they must apologize to the Chair. Former Prime Minister and JD(S) leader HD Devegowda stated that, as members of the House, respect for the ruling and appeal of the Chair is essential.

Union Minister of State for Skill Development and Entrepreneurship Jayant Chowdhary said every member has a duty to abide by the Chair's decision and that stern action should be taken against members who repeatedly violate it. JD(U) Executive President Sanjay Kumar Jha called the reference to the Chairman as "colleague" by the opposition member highly derogatory and demanded stern action against Jaya Bachchan. Union Minister of State for Agriculture Ram Nath Thakur also echoed his party's stance. Minister of State for Social Justice and Empowerment Ramdas Athawale termed the incident a "black day" and demanded an apology from the opposition.

BRS member KR Suresh Reddy and NCP leader Praful Patel also condemned the comments made against the Chairman. Earlier, opposition members from Congress, TMC, DMK, RJD, and other parties staged a walkout from the Rajya Sabha amid the uproar over Jaya Bachchan's remarks.

After the completion of the Zero Hour, Chairman Jagdeep Dhankhar was making a statement on alleged objectionable comments by BJP member Ghanshyam Tiwari against Leader of Opposition Mallikarjun Kharge. During this, SP member Jaya Bachchan made comments about the Chairman, which provoked him. Mr. Dhankhar took strong exception to Jaya Bachchan's comments, stating that her conduct was against the decorum of the House.<><>